**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 23.04.2017.**

## <u>ఎంసెట్ పరీక్షా కేంద్రాల వద్ద "144 (2) వ సెక్షన్" అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు టూటౌన్, మాచవరం, నున్న, పటమట, ఉంగుటూరు, మరియు పెనమలూరు పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో ఏ.పి.ఎంసెట్ -2017 (ఆన్‌లైన్ పరిక్షలు) **ఇంజనీరింగ్, అగ్రికల్చర్ (9) పరీక్షా కేంద్రాలలో** ది.24.04.2017 నుండి ది.26.04.2017 వరకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 13.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 14.30 గంటల నుండి 17.30 గంటల వరకు మరియు ది.28.04.2017వ తేదిన రెండు షిఫ్టులలో **మెడిసిన్‌కు సంబంధించి పరీక్షలు** జరుగనున్నాయి.

పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.ఎస్.గారు కమీషనరేట్ పరిధిలో పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద ***<u>ది.24.04.2017 నుండి 26.04.2017 వరకు మరియు 28.04.2017న '144 (2) సి.ఆర్.పి.సి. సెక్షన్ '</u>*** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

"144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, ఆయుధాలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు.

---xx----